


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 08, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ





## కేసీఆర్‌కు సీఎం హొదా

# సోనియమ్మ బిక్షే

- రాబోవు ఎన్నికల్లో ఫామ్ హౌస్‌కే కల్వకుంట్ల కుటుంబం పరిమితం
- తెలంగాణ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఐఎన్‌టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం
- ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చి.. హెల్త్ కార్డులు పంపిణీ చేసిన పొంగులేటి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**కేసీఆర్‌కు సీఎం హొదా** కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ బిక్ష అని తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆమె పెట్టిన బిక్షతోనే నేడు ఆ సీట్లో కూర్చొని అధికార మదాన్ని ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగిన ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ యూనియన్లో లేరనే నెపంతో తమ యూనియన్ ఆటో డ్రైవర్ల పై అధికార పార్టీ పెట్టే ఇబ్బందులు, వేధింపులను ఎదుర్కొనేందుకు కొత్తగా లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అధికార పార్టీ నేతల వేధింపులను న్యాయపరంగా ఎదుర్కొనేందుకు అయ్యే ప్రతి ఖర్చు ఇక నుంచి పార్టీ తరుపున తానే భరిస్తానని తెలిపారు. అదేవిధంగా కిమ్స్ ఆసుపత్రి తరుపున 50శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను ఇస్తున్నట్లు ప్రకటించి వెంటనే వాటి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా యూనియన్ లతో సంబంధం లేకుండా ప్రతి ఆటో డ్రైవర్కు పార్టీ తరుపున ఇన్సూరెన్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియ తక్షణమే అమల్లోకి వస్తుందన్నారు. ఆటో డ్రైవర్ సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం మిగతా 2లో..

## వనమాకు

# బిగ్ రిలీఫ్

- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమానే
- జలగం వెంకట్రావుకు నిరాశ
- 2వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు



2 లో

## ప్రగతి రథ చక్రాలు

# ఎప్పటికీ ఆగవు

- పట్టుబట్టి జట్టు కట్టి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించుకున్నం
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కేసీఆర్ నిర్ణయం ఫలించింది
- ఎన్నో ఏళ్ల కల మున్నేరు ఆర్ సీసీ వాల్
- శాశ్వత పరిష్కారం కోసమే రూ.150 కోట్లు మంజూరు

2 లో

- మంత్రి పువ్వాడకు ఘన స్వాగతం పలికిన మున్నేరు నిర్వాసితులు, బీఆర్ఎస్ శ్రేణులు





## కేసీఆర్‌కు సీఎం హోదా

# సోనియమ్మ భిక్షే

(మొదటిపేజీ తరువాయి..)

చేసుకోవాలని కోరారు. అనంతరం ఆటో డ్రైవర్ సోదరులకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేయడంతో పాటు బీఆర్ఎస్ కెవీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామ చేసిన సత్తార్ మియాను, మరికొంత మంది బీఆర్ఎస్, ఇతర పార్టీల ఆటో యూనియన్ నాయకులను, ఆటో డ్రైవర్లను ఐ ఎన్ టీ యూ సీ కండువా కప్పి ఆహ్వానించారు.

**రాబోవు ఎన్నికల్లో ఫామ్ హౌస్‌కే కల్వకుంట్ల కుటుంబం పరిమితం**

సమావేశ ప్రారంభానికి ముందు ప్రజా గాయకుడు గద్దర్ కు రెండు నిమిషాల పాటు నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఫామ్ హౌస్ కే కల్వకుంట్ల కుటుంబం పరిమితం అవ్వడం ఖాయమన్నారు. ఎన్నికలకు ముందే కేసీఆర్ కు ఆర్టీసీ ఉద్యోగులు, రైతులు గుర్తుకొచ్చారా అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఎన్నో ఉన్నా వాటన్నింటిని పక్కన పెట్టి ఈ రెండిటిపైనే దృష్టిసారించడం విడ్డూరమన్నారు. రైతులకు రుణమాఫీ ప్రకటన చేసి తొమ్మిదేళ్లు దాటిందన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో వారిని దూషించిన ముఖ్యమంత్రి నేడు వారిపై కపట ప్రేమ చూపించడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇలా ఎన్నో హామీలను గాలికొదిలేశారని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ విషయాన్ని కేసీఆర్ గ్రహించి ఎన్నికల స్టంట్ లను ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు రెండు లక్షల రూపాయాల రుణమాఫీతో పాటు ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తీసుకుంటుందన్నారు. ఐ ఎన్ టీ యూ సి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోరం కనకయ్య, ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, పార్టీ రాష్ట్ర నాయకురాలు బేబి స్వర్ణకుమారి, మాజీ డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని నరేంద్ర, దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, ఎం.డీ. ముస్తఫా, పల్లెబోయిన చంద్రయ్య, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, దుంపల రవికుమార్, మియాభాయ్, ఇమామ్ భాయ్, కొంగర జ్యోతిర్మయి, బోడా శ్రావణ్ కుమార్, కొప్పెర ఉపేందర్, ఐ ఎన్ టీ యూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, సిహెచ్. విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## వనమాకు

# బిగ్ రిలీఫ్

- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమానే
- జలగం వెంకట్రావుకు నిరాశ
- 2వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు ఎన్నిక చెల్లదని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్ట్ స్టే విధించడంపై వనమాకు బిగ్ రిలీఫ్ దొరికింది. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు ఎన్నిక చెల్లదని ఇటీవలనే తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అంతే కాకుండా ఎన్నికల్లో రెండవ స్థానంలో ఉన్న జలగం వెంకట్రావు ను ఎమ్మెల్యేగా గత ఎన్నికల నాటినుంచి పరిగణించాలని హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. దీనిపై వనమా హైకోర్టు లో తీర్పుపై స్టే ఇవ్వాలని అప్పీల్ చేసుకున్నారు. దాన్ని విచారించిన హైకోర్టు స్టే ఎత్తివేయడం కుదరదని తేల్చి చెప్పింది. దీంతో నాలుగురోజులు పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వనమా హాజరు కాలేక పోయారు. అదే సందర్భంలో కోర్ట్ తీర్పు ప్రకారం జలగం వెంకట్రావు తనను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించాలని శాసనసభ స్పీకర్‌కు అప్పీల్ చేసుకున్నారు. ఆయన సూచన మేరకు అసెంబ్లీ సెక్రటరీని కలిసి హైకోర్టు తీర్పు ను వివరించారు. తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారిని కలిసి హైకోర్టు కాపీలు అందించారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ అధికారి చెప్పారు. దీంతో జలగం కూడా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం కుదరలేదు. రాష్ట్ర గెజిట్ లో జలగం పేరు చేర్చలేదు. దీంతో వనమా హైకోర్టు తీర్పు పై సుప్రీంను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్ట్, హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తు ఉత్తర్వులు జారీచేసింది. దీంతో వనమా వెంకటేశ్వరావుకు బిగ్ రిలీఫ్ దొరికినట్లు అయింది. వనమా అనుయాయులు సంబరాలు జరుపుకుంటున్నారు జలగం ఆయన అనుయాయులు నిరాశకు గురైయ్యారు.

## ప్రగతి రథ చక్రాలు

# ఎప్పటికీ ఆగవు

- పట్టుబట్టి జట్టు కట్టి అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించుకున్నం
- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కేసీఆర్ నిర్ణయం ఫలించింది
- ఎన్నో ఏళ్ల కల మున్నేరు ఆర్ సీసీ వాల్
- శాశ్వత పరిష్కారం కోసమే రూ.150 కోట్లు మంజూరు
- మంత్రి పువ్వాడకు ఘన స్వాగతం పలికిన మున్నేరు నిర్వాసితులు, బీఆర్ఎస్ శ్రేణులు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో పేదల రవాణా సౌకర్యన్ని మరింత పటిష్ట పరచి, మరింత మెరుగు చేసేందుకే టిఎస్ ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఅర్ చారిత్రత్మికమైన నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. రూ.150 కోట్లతో మున్నేరు అర్ సీ సీ కాంక్రీట్ వాల్ నిర్మాణం, నిన్న అసెంబ్లీలో ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం అనంతరం మొదటి సారి ఖమ్మం విచ్చేసిన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి మున్నేరు బ్రిడ్జి వద్ద భారీ సంఖ్యలో మున్నేరు ముంపు బాధితులు, ఆర్టీసి ఉద్యోగులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. 43 వేల మంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు ముఖ్యమంత్రి కేసీఅర్ గారికి మనం ఎప్పటికి రుణపడి ఉండాలని కోరారు. ఖమ్మం మున్నేరు పై బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ఇప్పటికే రూ.180 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పుడు తాజాగా పేదలను మున్నేరు వరద ముంపు నుండి రక్షించేందుకు ముఖ్యమంత్రి కేసీఅర్ గారికి నివేదించగా తక్షణమే రూ.150 కోట్లు మంజూరు చేసి క్యాబినెట్ లో పేట్టి అమోదించుకున్నమని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ రాజీ పడదని, కేవలం ప్రజల సంక్షేమం మాత్రమే ఆశిస్తున్నదని అన్నారు.

## నాలుగున్నర దశాబ్దాల నమ్మకం

# శ్రీవాణి హైస్కూల్

- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చక్కని చిరునామా
- ఖమ్మం త్రీ టౌన్‌లో అగ్రగామి విద్యా సంస్థ
- నూరుశాతం ఉత్తమ ఫలితాలే లక్ష్యం
- వివిధ దేశాలలో అత్యున్నత పదవుల్లో శ్రీవాణి విద్యార్థులు
- బొగ్గారపు రాంచందర్ రావు సారథ్యంలో తిరుగులేని ప్రస్థానం

వనం నాగయ్య, కెరటం న్యూస్

**'ప్రపంచాన్ని మార్చాలంటే** శక్తివంతమైన ఆయుధం చదువొక్కటే..' నల్లసూరీడుగా పిలుచుకునే దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షులు నెల్సన్ మండేలా నోటి నుండి పలికిన ఈ మాటలే ఆ హైస్కూలు ప్రధానమైన నినాదం.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 43ఏండ్ల సుదీర్ఘ ప్రస్థానం.. ప్రతీ విద్యార్థి భవిష్యత్తును ఖరారుచేసే పదో తరగతి ఫలితాల్లో ప్రతీ ఏటా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలో ఒక ప్రభంజనంలా దూసుకుపోతున్న ఆ హైస్కూల్ మరేదో కాదు. ఖమ్మం ట్రంక్ రోడ్‌లోని, డీ మార్ట్‌కు సమీపంలో విజ్ఞాన శిఖరంలా వెలుగొందుతున్న శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొగ్గారపు రాంచంద్రర్‌రావు సారథ్యంలో తిరుగులేని ప్రస్థానాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న శ్రీవాణి హైస్కూల్ ప్రస్థానంపై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...







### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిరునామా

'విజ్ఞానం తోనే వికసించు జగత్తు.. నాణ్యమైన చదువే దానికి తొలి మెట్టు.. అమ్మ ఒడిలాంటి స్వచ్ఛమైన ప్రేమను పంచే విజ్ఞాన శిఖరంలా వెలుగొందుతున్న శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ తన ప్రస్థానాన్ని అధ్వితీయంగా కొనసాగిస్తోంది. అందుకే అనేక మంది ప్రముఖులు తమ పిల్లలను ఇక్కడ చదివిస్తూ ఉంటారు. తమ బిడ్డల బంగారు భవిష్యత్తుకు, సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుడతారు. ఎందరో భావిభారత ఉత్తమ పౌరులను తయారు చేసే కర్మాగారంలా శ్రీవాణి హైస్కూల్ త్రీ టౌన్ ప్రాంతంలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తోంది. దేశ విదేశాల్లో వెలుగొందుతున్న శ్రీవాణి స్కూల్ విద్యార్థుల మేథో సంపత్తి అందుకు చక్కని ఉదాహరణ. నిరంతరం నిపుణులైన ఉపాధ్యాయ బృందం విద్యార్థుల్లోని ప్రతిభకు సానబెట్టి.. ప్రపంచ అవనికపై విజ్ఞాన కాంతులు విరజిమ్ముతున్న కాంతి పుంజంలా విరాజిల్లుతోంది. శ్రీవాణి హైస్కూల్ ప్రస్థానాన్ని ఒక సారి గమనిస్తే దేశ విదేశాల్లో ఎల్లల్లేకుండా ప్రపంచ మంతా తమ విద్యార్థులను ఉత్తమ ఉద్యోగులుగా సాంకేతిక ప్రపంచానికి సరికొత్త పరిచయం చేశారు. పదో తరగతి ఫలితాల్లో తిరుగులేని ఫలితాలు సాధిస్తూ 'శ్రీవాణి' విద్యార్థుల కలల సౌధంలా తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది.

### ఎందరో మేథావులను రూపొందించిన కర్మాగారం శ్రీవాణి

శ్రీవాణిలో చదువుకున్న విద్యార్థుల వివరాలు ఒకసారి పరిశీలిస్తే పాఠకులు విస్తుపోవాల్సిందే. యావత్ భారతదేశం స్థాయిలో నిర్వహించే యూపీఎస్సీలో అత్యుత్తమ ర్యాంకు సాధించి ఐఏఎస్ అధికారిగా ఎంపికైన అడపా కార్తీక్ శ్రీవాణి విద్యార్థి కావడం గమనార్హం. కలెక్టర్ అడపా కార్తీక్‌తో పాటు వైరా మాజీ ఎమ్మెల్యే, ప్రతిష్టాత్మక టీఎస్‌పీఎస్సీ మాజీ డైరెక్టర్ బానోత్ చంద్రావతి, వైద్య రంగంలో తారాజువ్వల్లా వెలుగొందుతున్న వైద్యులు బి.ఉమ, టి.లక్ష్మణ్, బి.వనజ, ఫార్మ రంగంలో దూసుకుపోతున్న ఈ.చైతన్య, జీఎస్టీ అధికారిగా పనిచేస్తున్న కే.లవకుమార్, ఎస్‌బీఐలో కీలక బాధ్యతల్లో ఉన్న జి.శ్రీకాంత్, ఆదాయపన్ను శాఖలో బాధ్యతల్లో ఉన్న ఏ.కార్తీక్, జి.శ్రీహరి, పి.ఉదయ్, పంజాబ్ నేషనల్ బ్యాంకులో అధికారిగా విధుల్లో ఉన్న ఎస్‌కే.నాగుల్‌మీరా, నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న వై.రాజేష్, రెవెన్యూలో పనిచేస్తున్న ఎస్.నరేష్, టి.సురేందర్, మమత, వ్యాపార రంగంలో దూసుకుపోతున్న జి.అవినాష్, టి.రమేష్, అమెరికాలో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తున్న కే.దుర్గా ప్రసాద్, చెన్నైలో ఐఓసీఎల్‌లో అధికారిగా పనిచేస్తున్న ప్రసన్న రాథోడ్, భారత ఆర్మీలో పనిచేస్తున్న కొత్తపల్లి మహేష్..ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. నలభై మూడేండ్ల నుండి వేలాది మంది విద్యార్థులు ఇక్కడి నుండి అత్యుత్తమ విద్యను అందుకుని దేశ విదేశాల్లో ఉన్న వారు శ్రీవాణి హైస్కూల్ విద్యార్థులే కావడం గమనార్హం. ఖమ్మం నగరంలో అత్యంత సీనియారిటీ కలిగిన విద్యాసంస్థగా ప్రఖ్యాతిగాంచిన శ్రీవాణి హైస్కూల్ తమ విద్యార్థులచే అత్యధిక ఫలితాలు సాధిస్తూ ర్యాంకుల పంట పండిస్తున్న దిగ్గజ సంస్థగా విరాజిల్లుతోంది.

విద్యారంగంలో అపార అనుభవం, అంకితభావం, అసాధారణ పరిపాలనాదక్షత గల ట్రస్మ అధ్యక్షులు బొగ్గారపు రాంచందర్‌రావుచే నిర్వహించబడుతోంది. విద్యార్థులలో వివేకము, విషయ పరిజ్ఞానము, విశ్లేషణ శక్తిని పెంపొందించడానికి పేరు ప్రఖ్యాతులు గలిగిన ఉపాధ్యాయ బృందాన్ని ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. ప్రతి విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ కలిగి స్నేహపూర్వకమైన బోధన విధానం ద్వారా అత్యధిక ఉత్తీర్ణతా శాతాన్ని రాబట్టడంలో మాకు మేమే సాటి అని ఉపాధ్యాయ బృందం సగర్వగా చెప్పుకుంటారు.

### అత్యుత్తమ విద్య మా లక్ష్యం:

బొగ్గారపు రాంచందర్‌రావు
(కరస్పాండెంట్, శ్రీవాణి హైస్కూల్)



**నర్సరీ నుండి ఎస్ఎస్‌సీ** వరకూ ఇంగ్లీషు మీడియంలో అత్యుత్తమ విద్యను అందించడమే మా ప్రధాన లక్ష్యం. లాభాపేక్ష కాకుండా సేవా దృక్పథంతో విద్యార్థులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సింది తరగతి గదులే. ఆలాంటి తరగతి గదులు రేపటి తరగని నిధులుగా విలసిల్లుతూ ఉండాలన్నది మా ఆశయం. ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలో అత్యధిక ఏ1 గ్రేడ్లు సాధిస్తూ జైత్రయాత్ర సాగిస్తున్న విద్యాసంస్థ. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారి బంగారు భవిష్యత్తుకు వేదికగా శ్రీవాణి కృషిచేస్తోంది. తల్లిదండ్రులకు అందుబాటులో ఫీజులు, ముస్లిం, మైనారిటీల విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఉపకార వేతనాలు, కేజీ విద్యార్థులకు ప్లే వే మెథడ్‌లో విద్యాబోధన మా ప్రత్యేకం. హ్యాండ్ రైటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్, కంప్యూటర్‌లో ప్రత్యేక శిక్షణలో ప్రత్యేకంగా తర్ఫీదునిస్తున్నాం.

















# ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

**సామాజిక మార్పు కోసం పరితపించిన మహానుబావుడు గద్దరన్న : రామసహాయం మాధవీ రెడ్డి**

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్:** పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండల కేంద్రం లో కళాకారులు నిర్వహించిన గద్దరన్న సంతాప సమావేశం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి గారు పాల్గొని అమర జీవి గద్దరన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు, అనంతరం శ్రీమతి మాధవీ రెడ్డి గారు మాట్లాడుతూ తన జీవితం మొత్తం ప్రజల కోసమే అంకితం చేసి, ప్రజా యుద్ధ నౌకగా సామాజిక మార్పు కోసం పరితపించిన మహానుభావుడు గద్దరన్న అని, సమాజ మార్పు కోసం తన ప్రాణానికి ముప్పు ఉంది అని తెలిసినా అనేక సందర్భాల లో గద్దరన్న మీద దాడు లు జరిగినా, కాల్పులు జరిగినా నా ఈ జీవితం ప్రజల కె అంకితం అంటూ చివరి వరకు పోరాటం చేసిన గద్దరన్న ఆలోచనలు ఆశయాలు తపన మనందరికీ మార్గ దర్శకమని, ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుపోతు అవమానాలు లేని సమాజ నిర్మాణం కోసం అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం, అంతిమంగా అందరం తలెత్తుకొని జీవించే సమాజం కోసం ప్రతి ఒక్కళ్ళము కృషి చెయ్యటమే మనం గద్దరన్న కు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.

**గద్దర్ మృతి చాలా బాధాకరం: పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ప్రజా యుద్ధ నౌకగా పేరు తెచ్చుకుని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన యోధుడు గద్దర్ ఆకస్మిక మరణం చాలా బాధాకర మని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాల యం సంజీవరెడ్డి భవనంలో ఆయన సంతాప సభ ఏర్పాటు చేశారు.గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడు తూ.. ఖమ్మంలో భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ పాద యాత్రలో గద్దర్ అడుగులో అడుగేసి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తో రాష్ట్రంలో పెను మార్పు జరుగుతుందని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆయన చేసిన సెలవలను సువర్ణ అక్షరాలతో లికించద గినవని తెలిపారు. తెలంగణవాదులకు, ప్రజాస్వామ్య వాదులకు ఆయన మరణం తీరని లోటని అన్నారు. చివరి సారిగా ఖమ్మం లో జరిగిన భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభలో ఆయన పాల్గొని ఖమ్మానికి తనుకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాడిన పాటలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని అన్నారు.గద్దర్ కుటుంబ సభ్యులకు గుండె ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుతున్నట్టు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు వేగినాటి ఉదయ్ కుమార్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, జిల్లా ఐఎన్ టీయూసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, నగర మైనారిటి అధ్యక్షులు అబ్బాస్, నగర సేవాదళ్ అధ్యక్షులు గౌస్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి, రాష్ట్ర మైనారిటి నాయకులు రబ్బానీ, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, అక్కినేని పూర్ణచందర్ రావు,జహీర్ భాయ్, వాసిమ్, గోపి, తూములూరి లక్ష్మీ నరసింహారావు, పల్లా లింగయ్య,గజ్జి సూర్యనారాయణ, తవిడబోయిన రవి, పిట్టల రాము, నూకారపు వెంకటేశ్వేర్లు, ఇబ్రహీం, కరుణాకర్ రెడ్డి, కొంటెముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి, బండి నాగేశ్వరావు, నల్లమల సత్యాంబాబు పర్వత శ్రీనివాసరావు, అబ్దుల్ అహద్ పాల్గొన్నారు.

**ప్రజా గాయకుడు కామ్రేడ్ గద్దర్‌కు లాల్ సలాం**

**ఖమ్మం, ఆగస్ట్ 7, కెరటం న్యూస్:** ప్రజా గాయకుడు విప్లవోద్యమాలకు స్ఫూర్తి సామాజిక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ గద్దర్ అనారోగ్యంతో మృతి చెందటం సామాజిక ఉద్యమాలకు, ప్రజా కళాకారులకు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, దశాబ్దాల తరబడి బూర్జువా, భూస్వామ్య పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన విప్లవకారుడు గద్దర్ అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు ఖమ్మం లోని పెవిలియన్ గ్రౌండ్ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కామ్రేడ్ గద్దర్ చిత్రపటానికి పూలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గద్దర్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత బ్యాంకు ఉద్యోగం మానేసి సామాజిక ఉద్యమాలలో మరియు విప్లవోద్యమంలో దీర్ఘకాలం పని చేశారని, తన ఆట పాటతో విప్లవ గీతాలు ఆలపించేవాడని, అనేక మంది యువతను ఆకర్షించి విప్లవోద్యమంలో పయనింప చేశాడని, ఆ తర్వాత కాలంలో సామాజిక అభ్యుదయ ఉద్యమాల వైపు వచ్చారని, అనేక అభ్యుదయ సినిమాలలో గొప్ప పాటలు రచించారని, తన విప్లవ పాటలు ప్రజలను ఎంతో ఉత్తేజపరిచాయని అన్నారు. కామ్రేడ్ గద్దర్ మరణించడం ప్రజాస్వామ్య వాదులకు, సమాజానికి తీరని లోటని, వారి కుటుంబానికి తీరని లోటని, కామ్రేడ్ గద్దర్ కి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి సిపిఎం పార్టీ తరపున సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఎస్.నవీన్ రెడ్డి, వై.శ్రీనివాస్‌రావు, బోడపట్ల సుదర్శన్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సదానందం, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు చింతల రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మహిళా సంఘం నాయకురాలు భాగం అజిత, నాగేశ్వరరావు, వెంకటాద్రి, అఫ్జల్ పాల్గొన్నారు.

**ప్రజా యుద్ధనౌక గద్దర్ కు విప్లవ జోహార్లు..**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** పీడిత ప్రజల కోసం జీవితమంతా పనిచేసి,విప్లవ సాంస్కృతిక సేనానిగా, ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి. జననాట్యమండలి జనం గుండెల సప్పుడుగా తన పాటను ఊరురా తిరిగి ఎన్నో ప్రదర్శనలను ఇచ్చి దోపిడీ అణిచివేత, భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాటాలు చేశారు. అనేక ఆట,పాటలతో లక్షలాది మంది ప్రజలను చైతన్యం చేసినవాడు గద్దర్. ప్రత్యేక తెలంగాణ కోసం వందలాది సభలలో ధూ%శీ%దాం ప్రదర్శనలు ఇచ్చాడు. దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న అనేక పౌర హక్కుల ప్రజాస్వామ్య ఉద్యమాలలో తను పాల్గొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివాసులను నిర్వాసితులు చేస్తున్న పోలవరానికి వ్యతిరేకంగా, సింగరేణి ఓపెన్ కాస్టకు వ్యతిరేకంగా గద్దర్ అనేక పోరాటాలు చేశారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ ను కోల్పోవడం పీడిత ప్రజలకు తీరని లోటు గద్దర్ లేని లోటు తీర్చలేనిది. కానీ తను లేకపోయినా తను రాసి,పాడిన పాటలు ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఉంటాయనీ గద్దర్ పాటకు మరణం లేదని అన్నారు. ఈ కార్యక్రమానికి దేవిరెడ్డి విజయ్ అధ్యక్షత వహించగా సీసీఏ నాయకులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, కాకి భాస్కర్, ఐ వి రమణ రావు, చిర్రా రవి, పీర్ల మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గిరి, తెలంగాణ ఉద్యమ నాయకులు అరవ పెల్లి విద్యాసాగర్ రావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, సామాజిక ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం, టీజేఎస్ నాయకులు గోపగాని శంకర్రావు, యూనిటీ ఆఫ్ మాల నాయకులు చిలక బత్తిని కనకయ్య, లిక్కి కృష్ణారావు, కనకరాజు కళాకారులు పమ్మి రవి, రాగి వెంకన్న, పరకాల అజయ్, ప్రకృదిన్, విజయ్, నారాయణ, నాగేంద్రబాబు, రమేష్, జాన్, అసంఘటిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు వెంకన్న, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు నరేందర్, పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, మంగతాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించారు.



**ప్రజా గాయకుడు గద్దర్‌కు టీజేఎఫ్ నివాళి**

**ఖమ్మం, ఆగస్టు 7, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రజా యుద్ధనౌక గద్దర్ వినిపించిన గళం భవిష్యత్తు తరాలకు మార్గదర్శకమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సంతాపసభ ఏర్పాటుచేసి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు ఘన నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన గద్దర్ సంతాప సభలో యూనియన్ జిల్లా నాయకులు చిర్రా రవి మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గద్దర్ ఆడి, పాడి జాతిని మేల్కొల్పి ఉద్యమానికి ఆయు పట్టు అయ్యాడని, రాష్ట్ర సాధన కోసం ఆయన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. గద్దర్ విద్యార్థి దశ నుండి ఆయన రాసిన పాటలు ఆడిన ఆటలు సబ్బండ వర్గాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాయన్నారు. రాజకీయా లకతీతంగా గద్దర్ దేశవ్యాప్త ప్రజాభిమానాన్ని చూరగొన్నా డన్నారు. అటువంటి మహనీయుడికి జర్నలిస్టులు ఘన నివాళులు అర్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ విజేత, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, రాజేంద్ర ప్రసాద్, ఎస్కే జానీపాషా, కాపర్తి నరేంద్ర, నాయకులు వల్లూరి సంతోష్, కరీష అశోక్, హుస్సేన్, మోహన్, పానకాలరావు, మందుల ఉపేందర్, సాయి, పులి శ్రీను, ఉపేందర్, వెంకట కృష్ణారావు, ఖాసీం, రోషిరెడ్డి, నరేష్, ఆంతోటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధు, యాదగిరి, రామచంద్రరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపాలే అమృతం: డా.ఎం.నీరజ

## మాతృశ్రీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అమ్మ పాలు బిడ్డకు అమృతంతో సమానమని మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రం వైద్య నిపుణులు డా.ఎం నీరజ అభిప్రాయపడ్డారు. ఖమ్మంలోని పులిపాటి ప్రసాద్ కాంప్లెక్స్ లోని మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో తల్లిపాల గురించి బాలింతలు, గర్భిణులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో డా. నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రు పాలను ఒక గంట లోపు తాగించాలని సూచించారు. చిన్న పిల్లలు తల్లిపాలు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా మరియు బలంగా ఉంటారని తెలిపారు. తల్లిపాలు లేని వారితో పోలిస్తే, వారు అధిక బరువు, ఊబకాయం మరియు మధుమేహానికి గురయ్యే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. నవజాత శిశువులకు గొప్ప భోజనం తల్లి పాలేననీ, ఇది అనేక సాధారణ పిల్లల అనారోగ్యాలను నివారించడంలో సహాయపడే ప్రతిరోధకాలను కలిగి ఉంటుందని అన్నారు. "తల్లిపాలు అనేది తల్లి మరియు శిశువుకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించడానికి సహజమైన, ఉచిత మార్గమని డా.నీరజ అవగాహన కల్పించారు. తల్లిపాలు ఇచ్చే సమయంలో విడుదలయ్యే హార్మోన్ ఆక్సిటోసిన్, గర్భాశయం సంకోచించడంలో సహాయపడుతుందని అన్నారు. ప్రసవానంతర రక్తస్రావం అయ్యే అవకాశాలను తగ్గిస్తుందనీ, కాన్పు తర్వాత వేగంగా కోలుకోవడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు. తల్లిపాలు సహజ గర్భనిరోధకంగా పని చేస్తాయి, ఎందుకంటే ప్రత్యేకంగా పాలిచ్చే తల్లులకు డెలివరీ తర్వాత 8–10 నెలల వరకు పీరియడ్స్ ఉండవు, ఇది డెలివరీ సమయంలో జరిగిన నష్టం నుండి శరీరం కోలుకోవడానికి కూడా వీలు కల్పిస్తుందని అన్నారు. ఇది గర్భధారణ బరువును వేగంగా తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హైపర్‌టెన్షన్, డయాబెటిస్‌తో పాటు రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ అవగహన సదస్సు లో డా. రాజేష్ ఎంబ్రియిలజిస్ట్ , సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వలాభం కోసమే కందాల పార్టీ మారారు

- **పార్టీ మారని వారిపై అధికార మదంతో అక్రమ కేసులు బనాయింపు**
- **బీఆర్ఎస్‌కు కాలం చెల్లే రోజులు వచ్చాయి**
- **తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**





కూసుమంచి ప్రతినిధి, కెరటం న్యూస్

స్వలాభం కోసమే పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అధికార పార్టీలోకి చేరారని తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ముత్యాలగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కందాల పోటీ చేసిన సమయంలో ఎవరైతే ఆయన గెలుపునకు కృషి చేశారో వారంతా ఆయనతో పాటు అధికార పార్టీలోకి చేరలేదనే కోపంతో వారికున్న అధికార మదాన్ని ప్రయోగించి వారిపై అక్రమ కేసులను పెట్టించి జైళ్లకు పంపించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్‌కు కాలం చెల్లే రోజులు వచ్చాయని మరో మూడు నెలల్లో ప్రజల ఆశీస్సులు, దీవెనలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ గోడకు సున్నం కొట్టినంత సులువుగా అబద్ధాలు ఆడుతున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం బీఆర్ఎస్ చేస్తున్న స్టంట్లు అన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. అంతకుముందు పొంగులేటికి చేగొమ్మ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మలీదు సత్యనారాయణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. అదేవిధంగా ముత్యాలగూడెంలో మంకెన వాసును పరామర్శించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, రాయల నాగేశ్వరరావు, సుడిగాలి కిషన్ రావు, కన్నెటి వెంకన్న, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, బజ్జూరి వెంకట రెడ్డి, బొలికొండ శ్రీను, బొలికొండ రామకృష్ణ, పుల్లా రెడ్డి, సురేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్రా సీతారాములు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



# కరాటేలో సత్తా చాటిన త్రివేణి విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

8వ నేషనల్ షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్– 2013 – గురుషోటో కాన్ కరాటే వారి ఆధ్వర్యంలో వరంగల్లు లోని మున్సిపల్ స్టేడియంలో జరిగాయని. ఆపోటీ లో త్రివేణి విద్యార్థులు విజయం సాధించారని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా? వీరేంద్ర చౌదరి గారు తెలిపారు. ఈ పోటీలో వ్యక్తిగత కటా లో మొదటి స్థానంలో గౌతమ్ సిద్ధార్థ్ (4వ తరగతి), బి.మహీదర్ (ప్రథమ)బీ బి కీర్తన (రెండవ స్థానం) లో నిలిచారని (ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, తెలిపారు. ఈ సందర్భంగా (ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి– త్రివేణి పాఠశాలల డైరెక్టర్ వై. వేంకటేశ్వర రావు, సి.ఆర్.ఒ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్, అకడమిక్ ఇంచార్చి యం.డి. ముస్తఫా, కిడ్స్ ఇంచార్చి కె. స్వప్న, ఐఐటి ఇంచార్జ్ అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, (ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



# ఆర్టీసి ఉద్యోగులతో సంబరాల్లో పాల్గొన్న మంత్రి పువ్వాడ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

టీఎస్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అసెంబ్లీలో బిల్లు పేట్టి ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారిని సోమవారం వీడీఓస్ కాలని లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి తినిపించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులు గుర్రం ఉప్పలయ్య, తూము రాజేష్, కట్టోజు రామూర్తి, పప్పుల నాగరాజు, గుగ్గిల రోశయ్య, బుదిగం శ్రీను, బోయినేపల్లి శేఖర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలుగా వెంపటి రాజేశ్వరిరంగారావు నియామకం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:

వైశ్య రత్న , వైరా మాజీ మార్కెట్ డైరెక్టర్ , ప్రముఖ సంఘ సేవకులు , సేవా తత్పరులు మరియు వెంపటి హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ వెంపటి రంగారావు సతీమణి వెంపటి రాజేశ్వరిని తెలంగాణ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మరియు రాష్ట్ర మహిళా విభాగపు అధ్యక్షురాలు ఉప్పల శారద అందజేశారు . అనంతరం నియామక పత్రం అందుకున్న వెంపటి రాజేశ్వరిరంగారావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘీయుల అభ్యున్నతికి , నేను చేపట్టే అన్ని కార్యక్రమములకు, మీ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి, ఆర్యవైశ్య జాతి ఆర్థిక, సామాజిక, రాజకీయ వైభవమును, సభ్యత్వమును పెంపొందించుటకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంటి కోటేశ్వర రావు , మృత్యుంజయ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

